జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
బుధవారం | 23 | సెప్టెంబర్ | 2026 ♦ పేజీలు : 8



# ఏదులాపురం ఇంటిగ్రేటెడ్ భవన నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయండి

- నాణ్యతలో రాజీ పడొద్దు
- రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో ఇంటిగ్రేటెడ్ కార్యాలయాల భవన నిర్మాణ పనుల ఆకస్మిక తనిఖీ



2 లో ...



# అటవీ సంపదకు రక్షణ ఏది?

- అక్రమ కలప రవాణా, వన్య ప్రాణుల వేట పై అటవీశాఖ తీరును ప్రశ్నిస్తున్న ప్రజలు

**కల్లూరు, సెప్టెంబర్ 22 , ప్రజాజ్యోతి** అటవీ సంపదను పరిరక్షించాల్సిన అటవీ శాఖపై పలు ఆరోపణలు వెల్లు వెత్తుతున్నాయి. అడవుల్లో అక్రమ కలప రవాణా, వన్యప్రాణుల వేట వంటి కార్యకలాపాలు జరుగుతున్నాయి అన్న ఆరోపణలు వినిపిస్తున్నప్పటికీ వాటిని అడ్డుకోవడంలో సంబంధిత అధికారులు పూర్తిస్థాయిలో చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. దీంతో అటవీ సంపదకు రక్షణ కరువవుతోందన్న ఆందోళన స్థానికుల్లో నెలకొంది.

**అక్రమ రవాణాపై నిఘా ఏది?**

అటవీ ప్రాంతాల నుంచి కలప అక్రమంగా తరలిపోతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో పగటి వేళల్లోనే కలప తరలింపు జరుగుతున్నప్పటికీ సంబంధిత శాఖ అధికారులు గుర్తించడం లేదనే విమర్శలు ఉన్నాయి. అక్రమ రవాణాను అడ్డుకోవాల్సిన సిబ్బంది నిరంతరం నిఘా పెట్టాల్సి ఉన్నా క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ లోపిస్తోందని పలువురు అంటున్నారు.

**వన్యప్రాణుల రక్షణ పై ప్రశ్నలు**

అటవీ ప్రాంతాల్లో వన్యప్రాణుల రక్షణ కూడా ప్రశ్నార్థకంగా మారుతోందని స్థానికులు పేర్కొంటున్నారు. వేట కార్యకలాపాలు జరుగుతున్నాయన్న సమాచారం ఉన్నప్పటికీ వాటిపై సమర్థవంతమైన నిఘా, తనిఖీలు చేపట్టాల్సిన



మిగతా 2 లో...

# గణనాథుడి సన్నిధిలో రాజకీయ ప్రముఖులు



- ఖాన్ ఖాన్ పేటలో ఘనంగా గణేష్ నవరాత్రి వేడుకలు
- మంత్రి పొంగిలేటి శ్రీనివాసరెడ్డి, డాక్టర్ మట్టా దయానంద్ ప్రత్యేక పూజలు

**కల్లూరు, సెప్టెంబర్ 22: ప్రజాజ్యోతి** గణేష్ నవరాత్రి ఉత్సవాలు కల్లూరు మండలంలో భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా ఖాన్ ఖాన్ పేట 4వ వార్డ్ గణేష్ ఉత్సవ కమిటీ ఏర్పాటుచేసిన గణేష్ మండపంలో రాష్ట్ర మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ మంగళవారం ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులతో కలిసి ఉత్సవాల్లో పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన అన్న ప్రసాద కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, డాక్టర్ మట్టా దయానంద్ భక్తులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఖాన్ ఖాన్ పేట 4వ గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు, భక్తులతో కార్యక్రమాలు వివరాలను తెలుసుకున్నారు. గ్రామంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా భక్తి భావంతో నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మున్సిపల్ చైర్మన్

మిగతా 2 లో...

# ఎస్.సి, ఎస్.టి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో ఎమ్మెల్యే మట్టా రాగమయి

**సత్తుపల్లి సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన స్టేట్ హై పవర్ ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పాల్గొన్నారు.ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క , మంత్రి అడ్లూరి లక్ష్మణ్ , పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యులు, శాసన మండలి సభ్యులు, అలాగే ఎస్.సి, ఎస్.టి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్సీ ,ఎస్టీ వర్గాల సంక్షేమం, వారికి అందుతున్న ప్రభుత్వ పథకాలు, హక్కుల పరిరక్షణ, ఎదుర్కొంటున్న సమస్యలు మరియు వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై విస్తృతంగా చర్చించినారు.అణగారిన వర్గాలకు న్యాయం, సమాన అవకాశాలు కల్పించడం, వారి సంక్షేమాన్ని మరింత బలోపేతం చేయడం కోసం ప్రభుత్వం చేపడుతున్న చర్యలను సమర్థవంతంగా అమలు చేయడంపై సమావేశంలో ముఖ్యంగా చర్చ జరిపినారు.



# గణేష్ నిమజ్జనానికి విస్తృత ఏర్పాట్లు

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి** జిల్లావ్యాప్తంగా నేడు నిర్వహించనున్న వినాయక విగ్రహాల నిమజ్జనం ప్రశాంతంగా, సురక్షితంగా జరిపేందుకు జిల్లా యంత్రాంగం అన్ని రకాల విస్తృత ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు.నిమజ్జన ప్రక్రియలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పర్యవేక్షించేందుకు వివిధ శాఖల అధికారులను ఇన్‌ఛార్జ్‌లుగా నియమించినట్లు ఆయన అన్నారు.పోలీస్ శాఖ ఆధ్వర్యంలో తగినంత మంది పోలీస్ సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ట్రాఫిక్ నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు.నిమజ్జనం కోసం 18 రన్నింగ్,రెగ్యులర్ క్రేన్లు, రెండు రొటేటింగ్ క్రేన్లను అందుబాటులో ఉంచారన్నారు. గ్యాస్ కట్టర్లు, స్పేర్ డ్రైవర్లు, సాంకేతిక సిబ్బందిని షిఫ్టుల వారీగా కేటాయించినట్లు తెలిపారు.మత్స్య శాఖ, విపత్తు నిర్వహణ శాఖ




మిగతా 2 లో...

## ఏదులాపురం ఇంటిగ్రేటెడ్ భవన నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయండి

**ఖమ్మం రూరల్, ప్రజాజ్యోతి:** ఏదులాపురం మున్సిపాలిటీలోని వరంగల్ క్రాస్ రోడ్డు వద్ద గల తరుణీ హట్ ప్రాంగణంలో కొనసాగుతున్న ఇంటిగ్రేటెడ్ కార్యాలయాల భవన నిర్మాణ పనులను రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మంగళవారం ఉదయం ఆకస్మిక తనిఖీ చేశారు. పనుల నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడొద్దని, నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ భవన సముదాయం అందుబాటులోకి వస్తే.. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో వివిధ ప్రభుత్వ శాఖల సేవలు ఒకే చోట లభిస్తాయని, ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏదులాపురం మున్సిపల్ చైర్ పర్సన్ పోకబత్తిని అనిత, వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, మున్సిపల్ కమిషనర్ ఆళ్ళ శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఖమ్మం రూరల్ మండలాధ్యక్షులు తోట వీరభద్రం, పలువురు కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## గణనాథుడి సన్నిధిలో రాజకీయ ప్రముఖులు





(మొదటి పేజీ తరువాయి...)

ధారావత్ మోహన్ నాయక్, వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి కృష్ణారెడ్డి, మాజీ ఏఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, డైరెక్టర్లు, పుర కౌన్సిలర్లు భూక్య రాంబాయి శ్రీను, దాసరి సుధారాణి వెంకటేశ్వరరావు, యాస నాగమణి శ్రీకాంత్, జిల్లెల్ల స్వాతి భాస్కర్ రెడ్డి, ఖమ్మం పాటి రాధా వీరస్వామి, ఉబ్బన రాంబాబు, గుండ్ల పుల్లారావు, బీరవల్లి మాధవ్, మత్స్యశాఖ సొసైటీ చైర్మన్ లింగాల మారేష్, వైస్ చైర్మన్ బానోతు బాలు, సెక్రటరీ మారబోయిన శ్రీనివాసరావు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పోట్రూ అర్జున్ రావు పట్టణ అధ్యక్షులు షేక్ ఉస్మాన్ అలీ చల్లగుండ్ల వెంకటేశ్వరరావు (చౌదరి బాబు) గ్రామాల సర్పంచులు ఉప సర్పంచ్లు వార్డు సభ్యులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జనానికి విస్తృత ఏర్పాట్లు

(మొదటి పేజీ తరువాయి...)

సమన్వయంతో నిమజ్జన పాయింట్ వద్ద నిపుణులైన 150 మంది గజ ఈతగాళ్ళను, లైఫ్ జాకెట్లు, లైఫ్ బాయ్స్,ట్యూబులు, త్రాళ్ళు, రక్షణ పడవలు షిఫ్ట్ ల వారిగా అందుబాటులో ఉంచామన్నారు.మున్సిపల్, పంచాయతీ రాజ్ శాఖల ద్వారా నిమజ్జన మార్గాల్లో పారిశుధ్యం,నిరంతర తాగునీటి సరఫరా, తాత్కాలిక దీపాలు, బారికేడింగ్ ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఊరేగింపు మార్గాల్లో దారికి అడ్డుగా ఉన్న విద్యుత్ కేబుల్స్,లో-హ్యాంగింగ్ వైర్లను సరిచేసి, విద్యుత్ అంతరాయం లేకుండా అధికారులు, సిబ్బంది నియమించామన్నారు.ప్రథమ చికిత్స కేంద్రాలు, ప్రత్యేక వైద్య బృందాలు, కాటు (పాము / కుక్క) మందులు మరియు 108 అంబులెన్స్‌లను 24 గంటల పాటు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. నిమజ్జన ప్రాంతాల్లో ఫైర్ ఇంజన్లు, రెస్క్యూ వాహనాలు సిద్ధంగా ఉంచమన్నారు.భక్తులందరూ సూచించిన రూట్ మ్యాప్ ప్రకారం నిమజ్జన ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు. అధికారులకు, పోలీసులకు సహకరించి గణేష్ నిమజ్జన మహోత్సవాన్ని ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.

# అటవీ సంపదకు రక్షణ ఏదీ?

(మొదటి పేజీ తరువాయి...)

అవసరం ఉందని వారు కోరుతున్నారు. వన్యప్రాణుల సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

**చర్యలు నామ మాత్రమేనా?**

అక్రమాలకు పాల్పడుతున్న వారిపై కేసులు జరిమానాలు విధిస్తున్నప్పటికీ అవి నిరోధక చర్యలుగా మారడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. చిన్నపాటి జరిమానాలతో వ్యవహారాన్ని ముగించడం వల్ల అక్రమ కార్యక్రమాలకు పూర్తిస్థాయిలో అడ్డుకట్ట పడటం లేదని పలువురు అభిప్రాయపడుతున్నారు. అక్రమ కలప రవాణా వెనక దర్యాప్తు జరగాల్సిన అవసరం ఉందని స్థానికులు కోరుతున్నారు.

**ఉన్నతాధికారుల పర్యవేక్షణ అవసరం**

అటవీ సంపద పరిరక్షణ విషయంలో క్షేత్రస్థాయి సిబ్బంది పనితీరును ఉన్నతాధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ప్రజల కోరుతున్నారు. అటవీ ప్రాంతాల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహించి అక్రమ కలప రవాణా వేట కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావడంతో పాటు బాధ్యులను నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. అటవీ సంపద భవిష్యత్ తరాలకు కూడా అందాల్సిన సహజ వనరు కావడంతో దాని పరిరక్షణలో అధికారులు, ప్రజల సమన్వయంతో పని చేయాల్సిన అవసరం ఉంది. అక్రమ కార్యకలాపాలపై కఠిన నిఘా ఏర్పాటు చేసి అడవుల సంరక్షణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

## సత్తుపల్లిలో వెల్నెస్ సెంటర్ ఏర్పాటు చేపించండి

- పెండింగ్ సమస్యలు పరిష్కరించండి
- మంత్రి పొంగులేటికి విశ్రాంత ఉద్యోగుల వినతి పత్రం

**సత్తుపల్లి సెప్టెంబర్22(ప్రజా జ్యోతి)** నియోజక వర్గం కేంద్రమైన సత్తుపల్లిలో ఉపాధ్యాయులు, ఉద్యోగులు,విశ్రాంత ఉద్యోగుల సంక్షేమం కోరకు వెల్నెస్ సెంటర్ ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు వినతిపత్రం అందచేశారు.మంగళవారం సత్తుపల్లి పర్యటన చేసిన మంత్రి పొంగులేటితో విశ్రాంత ఉద్యోగులు మాట్లాడుతూ జిల్లా కేంద్రం ఖమ్మంలో ఉన్న వెల్నెస్ సెంటర్ దూరంగా ఉందని,సత్తుపల్లిలో సెంటర్ ఏర్పాటు చేస్తే వేలాదిమందికి ఉపయోగకరంగా ఉంటుందని వారు వినతి పత్రంలో పేర్కొన్నారు.దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న పీఆర్సీ నివేదికను వెంటనే తెప్పించుకొని,50 శాతం పిట్మెంట్



మంజూరు చేయాలని కోరారు. 6 డీఏల మంజూరు,రిటైర్ అయిన ఉద్యోగుల బకాయిల చెల్లింపు, సిపిఎస్ ను యూపీఎస్ గ మార్పుచేయాలని కోరారు.తప్పకుండా సమస్యల పరిష్కారంకు తన వంతు కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు.వినతిపత్రం అందచేసిన వారిలో సంఘ అధ్యక్ష,కార్యదర్శులు కేశవరెడ్డి ,ప్రకాశరావు ,మధుసూదనరాజు, కమల కుమారి తదితరులు ఉన్నారు.

# మార్నింగ్ వాకింగ్ వలన కలిగే ఆరోగ్య ప్రయోజనాలు

ఉదయం పూట నడవడం (Morning Walk) వల్ల శరీరానికి, మనస్సుకు ఎన్నో అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు చేకూరుతాయి. రోజును ఉత్సాహంగా ప్రారంభించడానికి ఇది ఒక ఉత్తమమైన మార్గం.

మార్నింగ్ వాకింగ్ వల్ల కలిగే ముఖ్యమైన ఆరోగ్య ప్రయోజనాలు ఇవే:



- గుండె ఆరోగ్యం మెరుగవుతుంది: రోజూ ఉదయం నడవడం వల్ల రక్తప్రసరణ బాగా జరుగుతుంది. ఇది రక్తపోటును (Blood Pressure) అదుపులో ఉంచి, గుండె జబ్బుల ముప్పును తగ్గిస్తుంది.
- బరువు నియంత్రణ: క్రమం తప్పకుండా వాకింగ్ చేయడం వల్ల శరీరంలోని అదనపు కేలరీలు కాలిపోయి, బరువు తగ్గడానికి మరియు బెల్లీ ఫ్యాట్ కరగడానికి సహాయపడుతుంది.
- మానసిక ఉల్లాసం, ఒత్తిడి తగ్గింపు: ఉదయాన్నే నడవడం వల్ల మెదడులో ఎండార్ఫిన్లు (ఆనందాన్నిచ్చే హార్మోన్లు) విడుదలవుతాయి. ఇది మానసిక ఒత్తిడి, ఆందోళన, డిప్రెషన్‌ను తగ్గించి మనస్సును ప్రశాంతంగా ఉంచుతుంది.
- రోగనిరోధక శక్తి పెరుగుతుంది: క్రమం తప్పకుండా వాకింగ్ చేసే వారిలో రోగనిరోధక వ్యవస్థ బలోపేతం అవుతుంది. దీనివల్ల సీజనల్ వ్యాధులు, జలుబు, దగ్గు వంటి ఇన్ఫెక్షన్ల బారిన పడే అవకాశాలు తగ్గుతాయి.
- మధుమేహం (Sugar) అదుపులో ఉంటుంది: ఉదయం నడక వల్ల శరీరంలో ఇన్సులిన్ సున్నితత్వం పెరుగుతుంది. ఇది రక్తంలోని చక్కెర స్థాయిలను అదుపులో ఉంచడానికి సహాయపడుతుంది. టైప్-2 మధుమేహం ఉన్నవారికి ఇది ఎంతో మేలు చేస్తుంది.
- ఎముకలు, కండరాలు బలాన్ని పుంజుకుంటాయి: నడక ఒక మంచి వ్యాయామం కావడం వల్ల కీళ్లు, కండరాలు దృఢంగా మారతాయి. వయసు పెరిగే కొద్దీ వచ్చే కీళ్ల నొప్పులు, ఆస్టియోపోరోసిస్ వంటి సమస్యలను ఇది నివారిస్తుంది.
- జీర్ణక్రియ మెరుగుపడుతుంది: ఉదయాన్నే నడవడం వల్ల జీర్ణవ్యవస్థ చురుగ్గా పనిచేస్తుంది. మలబద్ధకం వంటి సమస్యలు దూరమవుతాయి.
- విటమిన్ డి లభిస్తుంది: లేత ఎండలో నడవడం వల్ల శరీరానికి అవసరమైన విటమిన్ డి సహజంగా లభిస్తుంది. ఇది ఎముకల ఆరోగ్యానికి చాలా ముఖ్యం.
- మంచి నిద్ర పడుతుంది: ఉదయం పూట శారీరక శ్రమ చేయడం వల్ల రాత్రి పూట హాయిగా, ప్రశాంతంగా నిద్ర పడుతుంది.

ఆరోగ్యంగా ఉండటానికి రోజుకు కనీసం 30 నుండి 45 నిమిషాల పాటు మార్నింగ్ వాకింగ్ చేయడం మంచిది.



# హారిక యూత్ ఆధ్వర్యంలో ఘనంగా 9వ వార్షికోత్సవ మహా అన్నదానం





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక హారిక యూత్ ఆధ్వర్యంలో 9వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఈ రోజు బృహత్ అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు.

**భక్తిశ్రద్ధలతో వేడుకలు:** వార్షికోత్సవ సందర్భాన్ని పురస్కరించుకుని ఉదయం సంఘం సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి, సర్వజన సౌఖ్యాన్ని ఆకాంక్షిస్తూ కార్యక్రమాలను ప్రారంభించారు.

**ముఖ్య అతిథుల ప్రసంగం:** ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ప్రముఖులు మాట్లాడుతూ, హారిక యూత్ ఎనిమిదేళ్లుగా సమాజ సేవలో నిరంతరం ముందంజలో ఉండటం అభినందనీయమని కొనియాడారు.

**సమాజ సేవలో యువత పాత్ర:** యువత కేవలం పండుగలకే పరిమితం కాకుండా, సామాజిక బాధ్యతతో ఇటువంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం ఎంతో గర్వకారణమని అతిథులు పేర్కొన్నారు.

**విశేష స్పందన:** ఈ అన్నదాన ప్రసాద వితరణకు స్థానిక ప్రజలు, బాటసారులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రసాదాన్ని స్వీకరించారు.

**విస్తృత ఏర్పాట్లు:** వచ్చిన భక్తులకు,ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా హారిక యూత్ సభ్యులు అద్భుతమైన ఏర్పాట్లు చేసి, స్వయంగా వడ్డన కార్యక్రమాలు పర్యవేక్షించారు.

**ప్రజల మద్దతుకు ధన్యవాదాలు:** ప్రతి సంవత్సరం తమ వార్షికోత్సవ వేడుకలను విజయవంతం చేస్తున్న స్థానిక ప్రజలకు, శ్రేయోభిలాషులకు సంఘం ప్రతినిధులు ధన్యవాదాలు తెలిపారు.

**మరిన్ని సేవా కార్యక్రమాలు:** భవిష్యత్తులో కూడా హారిక యూత్ తరపున మరిన్ని వినూత్నమైన, సమాజహితకరమైన కార్యక్రమాలను చేపడతామని నిర్వాహకులు ప్రకటించారు.

**ఐక్యమత్యమే బలం:** సంఘంలోని సభ్యులందరి క్రమశిక్షణ, సమన్వయం,ఐక్యమత్యం వల్లనే ఈ 9వ వార్షికోత్సవ అన్నదాన కార్యక్రమం దిగ్విజయమైందని ప్రశంసించారు.



**హాజరైన ప్రముఖులు:** ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు, కాలనీ పెద్దలు, హారిక యూత్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం



**ఎర్రుపాలెం, ప్రజా జ్యోతి** మండల పరిదిబనిగండ్లపాడు గ్రామంలోని శీలం రామ్మోహనరెడ్డి మెమోరియల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ సమావేశంలో మంగళవారం రాష్ట్ర, జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలకు ఘన సన్మానం నిర్వహించారు. ఎంఈఓ మురళీమోహన్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన జంగాగురునాథరెడ్డి, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు చల్లా రంగారెడ్డి, రాజేశ్వరిలను శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా అవార్డు గ్రహీతల విద్యా సేవలను, విద్యార్థుల అభ్యున్నతికి వారు చేస్తున్న కృషిని ఎంఈఓ మురళీమోహన్ తదితరులు అభినందించారు. ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో మరింత అంకితభావంతో పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అనుమోలు కోటేశ్వరరావు, నంద్రు వెంకటేశ్వరరావు, మారపాక బాబురావు, వెల్లంకి నాగరాజు, కంచర్ల శ్రీనివాసరావుతో పాటు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# సూర్య తండలో ఘనంగా మహా అన్నదానం



**కారేపల్లి, సెప్టెంబర్ 22, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని సూర్య తండ గ్రామంలో మంగళవారం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గణేష్ నవరాత్రుల సందర్భంగా సూర్య తండలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద సర్పంచ్ బానోతు రాందాస్ నాయక్, యూట్యూబర్ సాయిల ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ దంపతులు, యూట్యూబర్ సాయి దంపతులు గణేశుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు పంచారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# డ్రైనేజ్ సమస్యను పరిష్కరించాలి

- **ఆదేర్ల వినయ్ కుమార్**



**కారేపల్లి, సెప్టెంబర్ 22, ప్రజా జ్యోతి:** సింగరేణి గ్రామపంచాయతీ లో డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (DYFI) సింగరేణి మండల కమిటీ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి బి. నెహ్రూ కి మంగళవారం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ మం డల కార్యదర్శి ఆదేర్ల వినయ్ కుమార్ మాట్లాడుతూ కారేపల్లి గ్రామములో అంబేద్కర్ నగర్ కాలనీలో తేలికపాటి వర్షం పడి నా రహదారులు బురదమ యం అవుతున్నాయని దీనికి కారణం డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడమేనని ఇండ్లలో వాడుకుంటున్న మురుగు నీరు వెళ్లే దారి లేక చిన్నపాటి వర్షానికి వర్షపు నీరు, మురుగునీరు కలిసి ఇండ్ల బయటికి వచ్చి బురద మయంగా మారుతున్నాయి,ఈ సమస్యను త్వరగా గ్రామపంచాయతీ అధికారులు ప్రజాప్రతినిధులను పరిష్కరించాలని ఆయన అన్నారు . నీరు ఎక్కడికక్కడ ఆగిపోవడం వలన దోమలకు నెలవుగా మారి పర్యావరణం దెబ్బతిని ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారు. రహదారిపై నడవడానికి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆధర్ల నాగరాజు, సాయి, పిట్టల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# మాణిక్యారం పాఠశాలకు ప్యూరి ఫైయర్ వితరణ



**కారేపల్లి, సెప్టెంబర్ 22, ప్రజా జ్యోతి :** సింగరేణి మండలం మాణిక్యారం గ్రా మ వాస్తవ్యులు కుంచారపు రవి వారి తండ్రి కుంచారపు రంగయ్య జ్ఞాపకార్థ ము మాణిక్యారం హై స్కూల్ పాఠశాల విద్యార్థుల సౌకర్యార్థ ము 25000 రూపాయలు విలువగల వాటర్ ప్యూరిఫైయర్ ను మంగళవారం వితరణ చేశారు. వాటర్ ప్యూరిఫైయర్ ను రవి తల్లి కుంచారపు నాగలక్షి , రవి పెద్దన్నయ్య కుం చారపు జగన్నాథం ల చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎంఈఓ జయరాజు మాట్లాడుతూ విద్యార్థుల సౌకర్యార్థం వాటర్ ప్యూరిఫైయర్ను వితరణ చేసిన కుంచారపు రవిని అభినందించా రు. ఎంఈఓ జయరాజు , ప్రధానోపాధ్యాయులు కిషన్ ఉపాధ్యాయులతో కలి సి నాగలక్షి ని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భూక్యా పద్మ ,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ జ్యోతి , పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిషన్ , ఉపాధ్యాయులు కృష్ణారావు, ఈర్యా ,నరసింహ, అప్పారావు, నాగేశ్వరరావు, ఆచార్యులు, గురుమూర్తి, స్వర్ణలత, రవి, కొత్తూరి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# గేటు కారేపల్లిలో గణేష్ నిమజ్జనానికి ఏర్పాట్లు పూర్తి

- **సర్పంచ్ పూసం ఎల్లయ్య**



**కారేపల్లి, సెప్టెంబర్ 22, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని గేటు కారేపల్లి గ్రామంలో వినాయక నవరాత్రులు ముగింపు సందర్భంగా సర్పంచ్ పూసం ఎల్లయ్య, సెక్రటరీ కె. అనూష ఆధ్వర్యంలో నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. మంగళవారం వారు మాట్లాడుతూ గ్రామం పరిధిలోని పెద్ద చెరువులో నిమజ్జనానికి దారి, లైట్లు ఏర్పాటు చేశాము. కమిటీ వారు ఊరేగింపు, నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించాలని వారు పేర్కొన్నారు.

# సెప్టెంబర్ 24న జాబ్ మేళా నిర్వహణ

- **జిల్లా ఉపాధి అధికారిణి మాధవి**

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** జిల్లాలోని నిరుద్యోగ యువతీ,యువకులకు ప్రైవేట్ రంగం హైదరాబాద్ అపోలో ఫార్మసీ,ఖమ్మం లోని వరుణ్ మోటార్స్, భారత్ హ్యుందాయి లలో ఉద్యోగాలు కల్పించుటకు ఈనెల 24న గురువారం ఉదయం 10 గంటలకు ఖమ్మం హవేలీ రెస్టారెంట్ ఎదురుగా ఉన్న టిటిడిసి నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారిణి ఎన్. మాధవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.హైదరాబాద్ లో పని చేసే విధంగా అపోలో ఫార్మసీలో ఫార్మాసిస్ట్, ట్రైనీ ఫార్మాసిస్ట్, ఫార్మసీ అసిస్టెంట్, ప్రొడక్ట్ అడ్వైజర్, రిటైల్ ట్రైనీ అసోసియేట్ గా పని చేయుటకు 18-35 సంవత్సరాల వయస్సు గలవారు, సంబంధిత ఉద్యోగానికి డి ఫార్మసీ, బి ఫార్మసీ,ఎం ఫార్మసీ (పిసిఐ), ఎస్సెస్సీ, ఇంటర్, డిగ్రీ అర్హత గల యువతీ, యువకులు అర్హులని, ఎంపికైన వారికి వేతనం 12 వేల 500 నుండి 25 వేల వరకు ఉంటుందని అన్నారు.ఖమ్మంలో పని చేసే విధంగా వరుణ్ మోటార్స్ లో సేల్స్ ఎగ్జిక్యూటివ్,టెక్నీషియన్,సెక్యూరిటీ, అడ్వైజర్ ఉద్యోగాలకు 22 నుండి 40 వయస్సు గల వారు అర్హులనీ, ఎంపికైన వారికి వేతనం 15 వేల నుండి 30 వేల వరకు ఉంటుందని, ఖమ్మం భారత్ హ్యుందాయి లో ఫీల్డ్ సేల్స్ కన్సల్టెంట్స్,టెక్నీషియన్,టెలి కాలర్ ఉద్యోగాలకు 23 నుండి 30 సంవత్సరాల అర్హులనీ,ఎంపికైన వారికి వేతనం 10 వేల నుండి 18 వరకు ఉంటుందని తెలిపారు.మొత్తం దాదాపు 127 ఉద్యోగ ఖాళీల భర్తీకి గాను జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు, తమ విద్యార్హతల సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో నిరుద్యోగ యువతీ,యువకులు జాబ్ మేళాకు హాజరు కావాలని, ఇతర వివరాలకు హెచ్ ఆర్ నంబర్ 928411-07531, 70369-02902, 72079-17714 నందు సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారిణి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఘనంగా 11వ అంతర్జాతీయ ఆయుర్వేద దినోత్సవం

- **యునాని మెడికల్ ఆఫీసర్, ఆయుర్వేద మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాజేందర్, డాక్టర్ షీలా స్రవంతి**







**సత్తుపల్లి సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి)** 11వ అం తర్జాతీయ ఆయుర్వేద దినోత్సవాన్ని పురస్కరించుకొని డిపార్ట్మెం ట్ ఆఫ్ ఆయుష్ ఆధ్వర్యంలో ప్రభుత్వ యునా ని వైద్యశాల, ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల సంయుక్తంగా పలు అవగాహన కార్యక్రమాలు మంగళవారం నిర్వహించారు.సెప్టెంబర్ 21న మొక్కలు నాటి, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించడంతో పాటు, అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్యకరమైన ఆహారం, సమతుల్య ఆహారం ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. సెప్టెంబర్ 22న ఆరో గ్య పరిరక్షణలో యోగా ప్రాధాన్యతను తెలియజేస్తూ యోగా వాక్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో యునాని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాజేందర్, ఆయుర్వేద మెడికల్ ఆఫీసర్ డాక్టర్ షీలా స్రవంతి, ఫార్మసిస్టులు సంతోష్‌కుమార్, కె. శ్రీనివాసరావు, యోగా ఇన్‌స్ట్రక్టర్ శాంతి, ఎస్ఎన్ఓ ప్రవీణ్ కుమార్, వంశీ తదితరులు పాల్గొన్నారు. ప్రజలు సంప్రదాయ వైద్య విధానాలతో పాటు యో గా, ఆరోగ్యకరమైన ఆహారం, పరిశుభ్రతను తమ దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని వారు సూచించారు.

## పాఠశాల బాలికలకు సైకిళ్లు పంపిణీ

- పంపిణీ చేసిన ఎస్బిఐ ఫౌండేషన్ సంస్థ
- ముఖ్య అతిథులుగా హాజరైన మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య, సర్పంచ్ పైడిపల్లి అనిత



**బోనకల్, సెప్టెంబర్ 22(ప్రజా జ్యోతి ):**మండల పరిధిలోని కలకోట ప్రాథమిక ఉన్నత పాఠశాల బాలికలకు ఎస్బిఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారి దా మాల పుల్లయ్య, ఆ గ్రామ సర్పంచ్ పైడిపల్లి అనిత హాజరయ్యారు. బాలికలకు వారు సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఎస్బిఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల బాలికలకు సైకిళ్లను అందజేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఎస్బిఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు అందిస్తూ ప్రభుత్వ పాఠశాల బాలికలకు కూడా సైకిళ్లు పంపిణీ చేయటం వలన ఎంతో ఉపయోగకరంగా. బాలికల వెలుగు సమాజానికి ఒక దిక్సూచి అన్నారు. సైకిల్ ఒక సాధనం మాత్రమే కాదని అది రెక్కలు అన్నారు కలలకు రెక్కలని అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఆర్సీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు సుంకర రామారావు, ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు దాసరి సునీల్ కుమార్ , ఎస్బిఐ ఫౌండేషన్ ప్రతినిధి అబ్బూరి కిరణ్, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## మత్తు మాయలో పడొద్దు. భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దు

- ఎక్సైజ్ శాఖ జిల్లా డిప్యూటీ కమిషనర్ సోమిరెడ్డి




**కారేపల్లి, సెప్టెంబర్ 22, ప్రజా జ్యోతి :**మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు,ఆరోగ్యంపై పడే దుష్ప్రభావాలపై ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ శాఖ కారేపల్లి సర్కిల్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు.సింగరేణి మండల కేంద్రంలో గల ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం మత్తు పదార్థాల నిర్మూలన,వాటి వల్ల కలిగే పరిణామాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్ ఖమ్మం జిల్లా డిప్యూటీ కమిషనర్ ఎం.సోమిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు మత్తు పదార్థాల వల్ల కలిగే నష్టాలను వివరించారు. మత్తు పదార్థాలకు అలవాటు పడటం వల్ల విద్యార్థుల చదువులు,ఆరోగ్యం,కుటుంబ జీవితం, భవిష్యత్‌పై తీవ్ర ప్రభావం పడుతుందని తెలిపారు.విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ చదువుపై దృష్టి సారించాలని,తమ చుట్టూ ఉన్నవారిలోనూ మత్తు పదార్థాలపై అవగాహన కల్పించాలని సూచించారు. యువత మత్తు పదార్థాలకు ఆకర్షితులు కాకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, అధికారులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ పి.లింగయ్య,ఉపాధ్యాయలు ఎం.సుదోమన్ రాజ్,సిహెచ్ సరిత,పి.శ్యాంప్రసాద్, సిబ్బంది,విద్యార్థులు, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

## శ్రీ సిద్ధి వినాయక సేవ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదానం



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** రిపోర్టర్ గుజ్జు గోపాలకృష్ణ, ఖమ్మంలోని శ్రీనగర్ కాలనీ రోడ్ నెంబర్ 13 లో గల శ్రీ సిద్ధి వినాయక సేవా కమిటీ 3 వ వార్షికోత్సవం సందర్భంగా మహా అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి మంగళవారం అన్నదాతలు సిరిపురపు నగేష్,ముత్తినేని దుర్గాప్రసాద్,రావెళ్ళ వినోద్,విగ్రహ దాత గుండెల వెంకటేశ్వరరావు,గుండెల అరుణకుమారి కమిటీ మెంబర్స్ దుర్గాప్రసాద్ ,సాయి రెడ్డి ,దుర్గేష్ ,పార్థు, ఉజిత్,తన్విష్,ముఖేష్, చైతన్య,వరుణ్,సోనేష్,మణికంఠ, విశ్వరాం,పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# భక్తిభావంతో వినాయక నవరాత్రి ఉత్సవాలు

**బోనకల్, సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి ) :**బోనకల్ మండల కేంద్రంలో శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో, ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా మంగళవారం తొమ్మిదో రోజు ప్రత్యేక పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. జగ్గయ్యపేట రోడ్డులో కలవల వెంకట లక్ష్మీనారాయణ, సుబ్బారావు ఇళ్ల సమీపంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం ఉదయం నుంచే భక్తులతో సందడిగా మారింది. వేద మంత్రోచ్చారణలు, గణనాథుని నామస్మరణలతో మండపం పరిసరాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి.



**వేద మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు**

9వ రోజు నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో కోణతాలపల్లి నాగేశ్వరరావు–కృష్ణవేణి దంపతులు, సుగ్గల వెంకట వీర బ్రహ్మాంజనేయులు–శ్రావణి దంపతులు పీఠాలపై ఆసీనులై విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో పురోహితుల సూచనలతో శాస్త్రోక్తంగా అభిషేకాలు, అర్చనలు నిర్వహించి, గణనాథునికి పుష్పాలతో ప్రత్యేక అలంకరణ చేశారు.వేద మంత్రోచ్చారణల మధ్య సాగిన పూజా కార్యక్రమాల్లో భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. విఘ్నేశ్వరునికి వివిధ రకాల నైవేద్యాలను సమర్పించి, ప్రత్యేక హారతులు నిర్వహించారు. అనంతరం ప్రజలకు ఆయురారోగ్యాలు, గ్రామంలో సుఖశాంతులు, పాడిపంటలు సమృద్ధిగా ఉండాలని, బోనకల్ ప్రాంతం మరింత అభివృద్ధి చెందాలని గణనాథుని ప్రార్థించారు.

**ఏటా ఘనంగా గణేష్ ఉత్సవాలు**

బోనకల్ మండల కేంద్రంలో శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాలను ఏటా భక్తిశ్రద్ధలతో నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని కమిటీ ప్రతినిధులు తెలిపారు. స్థానిక భక్తులు, యువత, మహిళలు, దాతలు, వివిధ వర్గాల ప్రజల సహకారంతో ఉత్సవాలను సమష్టిగా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.ఈ ఏడాది కూడా తొమ్మిది రోజుల పాటు గణనాథునికి ప్రతిరోజూ ప్రత్యేక అలంకరణలు, పూజా కార్యక్రమాలు నిర్వహించేలా శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఉత్సవాల నిర్వహణలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కమిటీ సభ్యులు సమన్వయంతో ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారని చెప్పారు.

**నిమజ్జన మహోత్సవానికి ఏర్పాట్లు**

తొమ్మిది రోజుల పాటు కొనసాగిన ఉత్సవాలు విజయవంతంగా ముగియడంతో శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం నిమజ్జన మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనే అవకాశం ఉన్న నేపథ్యంలో కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు.నిమజ్జన కార్యక్రమానికి ముందు ప్రత్యేక పూజలు, హారతులు నిర్వహించి గణనాథునికి వీడ్కోలు పలకనున్నట్లు శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. తొమ్మిది రోజులుగా స్వామివారిని దర్శించుకున్న భక్తులు నిమజ్జన వేడుకల్లోనూ పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలని కమిటీ ప్రతినిధులు కోరారు.

**ఉత్సవాల నిర్వహణలో కమిటీ సభ్యుల సమన్వయం**

శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న వినాయక నవరాత్రి ఉత్సవాల నిర్వహణలో కలవల వెంకట సుబ్బారావు, కలవల బాబు, యిమ్మడిశెట్టి రాము, అమరేశి సాయి కుమార్, రామారావు మేస్త్రి, కృష్ణా మేస్త్రి, బంధం దుర్గారావు, ఎలక్ట్రీషియన్ సాయి, గంగాధరి కృష్ణ, పాండురంగారావు, నరేందర్, ఫ్యాన్సీ షాప్ సాయి, బ్రహ్మాంజనేయులు, కూడుపుగంటి కృష్ణ, నాగేశ్వరరావు, కాలసాని పరశురామ్, గెల్లా ఉదయ్ తదితరులతో పాటు మహిళలు కీలకంగా పాల్గొంటున్నారు. పూజా కార్యక్రమాల ఏర్పాట్లు, భక్తులకు తీర్థప్రసాదాల పంపిణీ, మండపం వద్ద అవసరమైన ఏర్పాట్లను శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు సమన్వయంతో నిర్వహించారు. ఉత్సవాలు ఎలాంటి అవాంతరాలు లేకుండా కొనసాగేందుకు స్థానికుల సహకారం అందుతున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

**భక్తులతో కిక్కిరిసిన మండపం**

తొమ్మిదో రోజు ప్రత్యేక పూజలకు బోనకల్ సెంటర్‌తో పాటు పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. మహిళలు, యువత, వృద్ధులు కుటుంబ సమేతంగా గణనాథుని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. భక్తులు స్వామివారికి పూజలు నిర్వహించి, తమ మొక్కులు చెల్లించుకున్నారు.పూజా కార్యక్రమాల అనంతరం శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. గణనాథుని నామస్మరణలు, భక్తిగీతాలతో మండపం పరిసర ప్రాంతం మార్మోగింది. భక్తుల రాకతో బోనకల్ కేంద్రంలో పండుగ వాతావరణం నెలకొంది. "వక్రతుండ మహాకాయ" అంటూ భక్తుల నామస్మరణలు, వేద మంత్రోచ్చారణలు, ప్రత్యేక పూజలతో తొమ్మిదో రోజు వినాయక ఉత్సవాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో తొమ్మిది రోజుల పాటు భక్తులను అలరించిన గణనాథుని నవరాత్రి ఉత్సవాలకు బుధవారం జరిగే నిమజ్జన మహోత్సవంతో ఘనంగా ముగింపు పలకనున్నారు.

## జీళ్ళచేర్వు గ్రామంలో మహా అన్నదానం , ప్రత్యేక పూజలు

- గణనాధుని సన్నిధిలో మహా అన్న ప్రసాదం
- ఉత్సవాలు అందరికీ ఆనందాన్ని కలిగించేలా నిర్వహించుకోవాలి
- యువత సామాజిక సేవలో పాల్గొనాలి
- అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించిన నేలకొండపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ మొక్క ఉపేందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల లింగయ్య



**పాలేరు ఆర్.సీ సెప్టెంబర్ 22 ప్రజా జ్యోతి** కూసుమంచి మండల పరిధిలోని జీళ్ళచేర్వు గ్రామంలో మెయిన్ సెంటర్లో శ్రీ మహా విగ్నేశ్వర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మహా అన్నదానం కార్యక్రమానికి ఘనంగా నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల లింగయ్య నేలకొండపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ మొక్క ఉపేందర్ కమిటీ సభ్యులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నెలకొండపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ మొక్క ఉపేందర్ మాట్లాడుతూ భక్తిశ్రద్ధలతో క్రమశిక్షణతో వినాయక నవరాత్రి ఉత్సవాల నిర్వహిస్తూ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులను యువతను అభినందించారు. అన్ని దానాలో కన్నా అన్నదానం ఎంతో గొప్పదని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల లింగయ్య మాట్లాడుతూ చిన్నారులు ప్రత్యేకంగా గణనాథుని విగ్రహం ఏర్పాటు చేసి పూజల నిర్వహించడం ఎంతోఅభినందనీయమని, భావితరాలకు సాంస్కృతి సంప్రదాయాలను చాటి చెప్పే విధంగా చిన్నారులు విగ్రహం ఏర్పాటు చేయటం ఎంతో గొప్ప విశేషమని ఆయన అన్నారు. గణనాథుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. కుల మతాలకు అతీతంగా ప్రజలు గణనాథుని భక్తిశ్రద్ధలతో పూజిస్తారని ఉత్సవాలు అందరికీ ఆనందాన్ని కలిగించే విధంగానిర్వహించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా మొక్క శ్రావణి మాట్లాడుతూ పండగలు ప్రజల్లో ఐక్యత సోదర భావం పెంపొందిస్తాయని పేర్కొన్నారు. పూర్వీకులు నుంచి వస్తున్న సాంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత నేటి తరం పై ఉందని ఆమె అన్నారు. అన్ని వర్గాల ప్రజలు సమిష్టిగా పండగలు నిర్వహిస్తూ మత సామ్రాస్యాలను చాటటం అభినందనీయమని ఆమె అన్నారు. యువత ఉత్సవాలకే పరిమితమే కాకుండా సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని ఆమె పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరు పరస్పర సహకారంతో శాంతియుత వాతావరణంలో వేడుకలు జరుపుకోవాలని సూచించారు.వినాయక నిమజ్జ కార్యక్రమాన్ని ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని ఎలాంటి అవాంఛనీయ ఘటన చోటుచేసుకుంటా నిర్వాహకులు జాగ్రత్త తీసుకోవాలని సూచించారు. పోలీసు సూచనలు నిబంధనలు లోబడి నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు అమర గాని సుదర్శన్, అమరగాని గౌతమ్, అయితగాని అంజి, బాలబోయిన దేవేందర్, అంబాల విజయ్, లక్ష్మీ రామ్ చరణ్, పుట్ట వేణు, గోపగాని మహేష్, అయిత గాని వెల్లగౌడ్, బాలబోయిన రవి, అంబాల వీరబాబు, అయితగాని ఉపేందర్, అయితగాని జగన్ గ్రామ ప్రజలు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.



# మానవ అక్రమ రవాణా చట్టం కింద ఎఫ్ఐఆర్ నమోదు

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

11 9 2026న అసోసియేషన్ ఫర్ వాలంటరీ యాక్షన్ , ఎన్జీవో ఢిల్లీ నుంచి వచ్చిన సమాచారం ప్రకారం 14సంవత్సరాల ఒక మైనర్ బాలికను నేపాల్ నుండి అక్రమంగా ఇండియాకు ఇద్దరు మహిళలు తీసుకువచ్చి రప్తి సాగర్ ఎక్స్ప్రెస్ లో కేరళ లోని కొల్లం వైపుగా తీసుకు వెళుతున్నారని సమాచారం స్థానిక ఏఐడీ ఎన్జీవో కి రావడం జరిగింది.ఏఐడీఎన్జీవో వారు వెంటనే అట్టి సమాచారాన్ని మహిళా శిశు సంక్షేమ శాఖ వారికి జిల్లా బాలల పరిరక్షణ విభాగ అధికారిణి గారికి తెలియ చేయగా వారు వెంటనే స్పందించి రైల్వే చైల్డ్ హెల్ప్ డెస్క్, జి ఆర్ పి మరియు ఆర్పిఎఫ్ వారికి సమాచారం అందించగా అందరి సమన్వయంతో ఆ మైనర్ బాలికను మరియు ఇద్దరు మహిళలను రెస్క్యూ చేయడం జరిగింది .మైనర్ బాలికను చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఖమ్మం వారి ముందు హాజరుపరచగా వారి ఆదేశాల మేరకు బాలికను బాలల



సదనం నందు ఉంచడం జరిగినది. సదరు ఇద్దరు మహిళలపై గవర్నమెంట్ రైల్వే పోలీస్ వారు మానవ అక్రమ రవాణా చట్టం కింద ఎఫ్ఐఆర్ నమోదు చేసి రిమాండ్కు పంపించడం జరిగినది .తరువాత ఆ బాలిక యొక్క కుటుంబ స్థితిగతులు సమాచారాన్ని అందించాల్సిందిగా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ వారు ఆదేశించారు. నేపాల్ చెందిన మైటీ నేపాల్ అనే స్వచ్ఛంద సంస్థ వారు వెంటనే బాలిక యొక్క కుటుంబా నేపధ్య పరిస్థితులను నివేదిక పంపించడం జరిగినది.పాప యొక్క ఇద్దరి తల్లిదండ్రులు కూడా అంధులు కావడం వలన వారు ఇక్కడికి రావడం సాధ్యం కాకపోవడంతో మైటీ నేపాల్ సంస్థ ద్వారా నేపాల్ ఎంబసీ ఇండియా కార్యాలయం అనుమతితో ది 21-9-2026న మైటీ నేపాల్ ప్రతినిధి ఖమ్మం వచ్చి చైల్డ్ వెల్ఫేర్ కమిటీ వారి ముందు హాజరై తగిన ఆధారాలను పత్రాలను చూపించడం జరిగినది. అన్ని పరిశీలించిన పిదప చైల్డ్ వెల్ఫేర్ కమిటీ వారు , పాపను జిల్లా కలెక్టర్ దివాకర్ టి ఎస్ సమక్షంలో అప్పగించడం జరిగినది.మానవ అక్రమ రవాణా కి గురైన బాధితులకు ఇచ్చే 20వేల రూపాయల నగదును జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ చేతుల మీదుగా పాపకు ఇవ్వడం జరిగినది పాప యొక్క పునరావాసానికి కుటుంబంలో మరలా తిరిగి మమేకం అవ్వడానికి వీటిని ఉపయోగిస్తూ చక్కని సంరక్షణలో పాపను సంరక్షించి ప్రయోజకురాలిని చేయవలసిందిగా కలెక్టర్ సూచించనైనది . ఈ బాలికను అప్పగించే ప్రక్రియ మొత్తం జిల్లా బాలల పరిరక్షణ అధికారిని విష్ణువందన సమన్వయం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిని ప్రమీల జిల్లా బాలల పరిరక్షణ విభాగం అధికారిని విష్ణువందన చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు లింగయ్య లక్ష్మణ్ ఏఐడీ సంస్థ డైరెక్టర్ పి ఎస్ ఎస్ హరి ప్రసాదరావు మైటీ నేపాల్ సంస్థ ప్రతినిధి మహేశ్వరి బాలల సదనం సూపరిండెంట్ నవ్య, లీగల్ ప్రొబేషనరీ ఆఫీసర్ శ్రీలక్ష్మి , ఏ ఐ డి సంస్థ జిల్లా కోఆర్డినేటర్లు కే శ్రీనివాస్ రాజేష్ అసోసియేషన్ ఫర్ వాలంటరీ యాక్షన్ కోఆర్డినేటర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్యలపై మంత్రి పొంగులేటికి వినతి పత్రం అందించిన సిపిఎం బృందం



**పాలేరు ఆర్ సి సెప్టెంబర్ 22 ప్రజా జ్యోతి** మండల వ్యాప్తంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు, వ్యవసాయానికి నాణ్యమైన కరెంటును అందించాలని కోరుతూ మంగళవారం మండలంలోని గురవాయిగూడెం గ్రామంలో రాష్ట్ర మంత్రి రెవిన్యూ, గృహ నిర్మాణాల శాఖ మంత్రి పొంగలేటి శ్రీనివాస్ రెడ్డి కి సిపిఎం బృందం సభ్యులు వినతి పత్రం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి తోటకూరి రాజశేఖర్ మాట్లాడుతూ మండలంలో వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్ అందించాలని, లో వోల్టేజ్ సమస్య వల్ల వ్యవసాయ మోటర్లు కాలిపోతున్నాయని, వ్యవసాయ రంగానికి 16 గంటలు నాణ్యమైన విద్యుత్ అందించి పంటలను కాపాడాలని, పాలేరు జలాశయం నుండి భక్త రామదాసు ఎత్తిపోతల ద్వారా మండల వ్యాప్తంగా ఉన్న చెరువులను నింపి భూగర్భ జలాలను పెంచి, తాగునీటి సమస్య రాకుండా చూడాలని,మండల వ్యాప్తంగా నెలకొన్న ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మల్లెల సన్మతరావు, పాలేరు డివిజన్ కమిటీ సభ్యులు యడవల్లి రమణారెడ్డి, శీలం గురుమూర్తి, బిక్కసాని గంగాధర్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కర్ణబాబు, డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు నిమ్మల జగదీష్, సీనియర్ నాయకులు జగన్మోహన్ రెడ్డి, కృష్ణంరాజు మండల కమిటీ సభ్యులు, గ్రామ నాయకులు, పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు

- పాలేరు జలాశయంలో వినాయక నిమజ్జనం నిషేధం
- వినాయక విగ్రహాలు తరలింపు సమయంలో విద్యుత్ ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు
- వినాయక నిమజ్జనానికి ప్రతిష్ట భద్రత చర్యలు
- జీళ్ళచేర్వు వద్ద గణేష్ నిమజ్జను ఏర్పాటును క్షేత్ర స్థాయిలో పరిశీలించిన తాసిల్దార్ సైదులు, కూసుమంచి ఎస్ఐ నాగరాజు, ఎంపీడీవో జస్వంత్ కుమార్, ఇరిగేషన్ డి ఈ చిట్టిబాబు



**పాలేరు ఆర్.సీ సెప్టెంబర్ 22 ప్రజా జ్యోతి** ఈనెల 23,24 తేదీల్లో జరగనున్న వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంత సురక్షంగా నిర్వహించేందుకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని కూసుమంచి తాసిల్దార్ సైదయ్య మంగళవారం అధికారులను ఆదేశించారు. అనంతరం ఆయన కూసుమంచి మండల పరిధిలోని జిల్లా చెరువు గ్రామంలో చెరువు వద్ద ఏర్పాటుచేసిన నిమజ్జన ఘాట్లను కూసుమంచి ఎస్ఐ నాగరాజు అధికారతో కలిసి ఆయన పరిశీలించారు. కూసుమంచి మండలంలో 41 గ్రామాలలో ఏర్పాటుచేసిన వినాయక విగ్రహాలను జీల చెరువు గ్రామంలో చెరువులలో నిమజ్జనం చేయాలని కూసుమంచి తాసిల్దార్ సైదులు అధికారులకు ఆదేశించారు.వినాయక నిమజ్జనం పురస్కరించిన కావాల్సిన సౌకర్యాలు ట్రాఫిక్ నియంతన తదితర అంశాలపై దిశ నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కూసుమంచి తాసిల్దారు సైదులు మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఘనంగా నిర్వహించేందుకు అన్ని సౌకర్యాలతో ఏర్పాట్లు జరుగుతున్నాయని ఆయన అన్నారు. నిమజ్జనానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉందన్న అన్ని శాఖ అధికారులతో సంబంధంతో పనిచేసి పట్టిస్తామైన భద్రత చర్యలు చేపట్టాలని వారు సూచించారు. జీలచెరువు ఊర చెరువు దగ్గర నీటిమట్టం ఉన్నందున బారిగెడు, గజ ఈతగాలు, క్రైను, బోట్లు, రక్షణ పరికరాలు సిద్ధంగా ఉంచాలని ఆయన ఆదేశించారు. ప్రమాదకర ప్రాంతాలు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి పోలీసులతో నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని రాత్రి నిమజ్జనాలకు తగిన లైటింగ్ ఏర్పాట్లు చేయాలని ఆయన సూచించారు. ట్రాఫిక్ నియంత్రణ పార్కింగ్ ప్రవేశ నిష్క్రమణ మార్గాలను ముందుగానే సిద్ధం చేసి అత్యవసర వాహనాలకు ఇబ్బంది లేకుండా చూడాలని తెలిపారు. ఎత్తు కలిగిన గణేశు విగ్రహాలకు ఇబ్బందులు లేకుండా నిమజ్జన ప్రాంతాలకు తరలించాలని చర్యలు చేపట్టాలని సూచించారు. ఇందుకోసం ప్రత్యేక రూటు పోలీసు బందోబస్తు రవాణా ఏర్పాటు ముందుగానే చేయాలని ఆదేశించారు. భక్తులకు తాగునీరు పారిశుధ్య వైద్య సదుపాయాలు అందుబాటులో ఉంచాలని నిమజ్జనం ప్రశాంతంగా సురక్షితంగా జరిగేలా పోలీసు రెవెన్యూ, విద్యుత్, వైద్య ఆరోగ్య, అగ్నిమాపక ,నీటిపారుదల శాఖ, గ్రామపంచాయతీ కార్యదర్శులు గ్రామపంచాయతీ సిబ్బంది, సామాన్యంతో పనిచేయాలని ఆయన సూచించారు. వినాయక విగ్రహాలు తరలింపు సమయంలో విద్యుత్ శాఖ ప్రమాదాలు జరగకుండా ప్రత్యేక జాగ్రత్త తీసుకోవాలని ఆయన అన్నారు.షార్ట్ సర్క్యూట్ అవకాశం లేకుండా ముందస్తు భద్రత చర్యలు చేపట్టను ఆయన సూచించారు. వినాయక విగ్రహాల తరలింపు సమయంలో విద్యుత్ శాఖ ప్రమాదంలో జరగకుండా ప్రత్యేక జాగ్రత్త తీసుకోవాలని ఆయన అన్నారు.నిమజ్జనాన్ని ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు శ్రేయ నియంత్రణ పాటించాలని ఉత్సవ కమిటీ సభ్యులు పోలీస్ అధికారులకు పూర్తిస్థాయిలో సహకరించాలని ఆయన కోరారు. నిమజ్జనం పాయింట్ వద్ద మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని 108 వాహనం, పాముకాటు మందులు అందుబాటులో ఉంచాలని ఆయన తెలిపారు.నిమజ్జనం పాయింట్ వద్ద షిఫ్టు లో పారిశుద్ధ్య సిబ్బందిని నియమించి నిరంతరం పరిశుభ్రత పాటించేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. నిమజ్జనం పాయింట్ వద్ద క్రైన్లకు అదనపు డ్రైవర్లు క్రైన్ మరమ్మతులు చేసే మెకానికులను అందుబాటులో ఉంచాలని ఆయన అన్నారు. నిమజ్జనం రోజు ఉదయం 6 గంటలకే క్రేన్ సిద్ధంగా ఉండేలా చూడాలని అన్నా రు.



విగ్రహాలు తరలింపుకు అడ్డుగా చెట్టు కొమ్మలను ముందుగానే తొలగించాలని ఆయన అన్నారు. నిమజ్జం పాయింట్ వద్ద అవసరమైన మేరకు గజ ఈతగాలను ,షీ ఫ్టుల వారిగా నియమించాలని, సిమ్మర్లతో ముందుగానే చర్చించి వారికి విధులు షీఫ్ట్ వివరాలను తెలియజేయాలని అన్నారు. గణేష్ విగ్రహాన్ని నిమజ్జనక అవసరమైన రూట్ మ్యాపును ముందుగానే సిద్ధం చేయాలని అన్ని వివిధ శాఖలు అధికారులు, ఉత్సవ కమిటీలు సామాన్యముతో పనిచేసి గణేశ నిమజ్జనం కార్యక్రమం విజయవంతంగా నిర్వహించాలని ఆయన అన్నారు.

**మద్యం సేవించి రావద్దు: కూసుమంచి సీఐ సంజయ్ కుమార్**

వినాయక నిమజ్జన కార్యక్రమానికి మద్యం సేవించి రావద్దని కూసుమంచి సీఐ సంజయ్ కుమార్ సూచించారు. విగ్రహాలు నిమజ్జనం క్రమ పద్ధతిలో జరిగేలా మండపాల నిర్వాహకులు పోలీసు వారికి సహకరించాలని ఆయన కోరారు.

**డీజే లకు చెక్: కూసుమంచి ఎస్ఐ నాగరాజు**

కూసుమంచి మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ఊరేగింపుల సమయంలో డీజేలు అధిక శబ్దంతో, కూడిన సంగీతాన్ని వినియోగించరాదని కూసుమంచి ఎస్ఐ నాగరాజు స్పష్టం చేశారు. ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా పోలీసు సూచన మేరకు ఊరేగింపు నిర్వహించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సైదులు, ఎస్.ఐ నాగరాజు, ఎంపీడీవో జస్వంత్ కుమార్, ఇరిగేషన్ డి ఈ చిట్టిబాబు, ఇరిగేషన్ ఏఈ శేఖర్, కరెంట్ ఏడి వెంకట్, కరెంట్ ఏఈ ఖదీర్, నెలకొండపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ మొక్క.ఉపేందర్, గ్రామపంచాయతీ సర్పంచ్. అయిత గాని వెంకట రమణ, పాలకమండ సభ్యులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు రాజేష్, వెంకటేశ్వర్లు, రవి, ఉపేందర్, కరెంటు ఏఎల్ఎం కమలాకర్, గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సేవా దృక్పథాన్ని చాటుకున్న రావినూతల మాజీ సర్పంచ్ వజీర్

- ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అండగా నిలిచిన " వజీర్"
- ముష్టికుంట్ల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు 50 స్టీల్ గ్లాసులు పంపిణీ
- వజీర్ సేవాభావం అభినందనీయం
- ముష్టికుంట్ల గ్రామ సర్పంచ్ పిల్లలమర్రి నాగేశ్వరరావు



**బోనకల్, సెప్టెంబర్ 22(ప్రజా జ్యోతి):**పదవిలో ఉన్నా.. లేకున్నా ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న రావినూతల మాజీ సర్పంచ్ ఎస్.కె. వజీర్ మరోసారి తన సేవా దృక్పథాన్ని చాటుకున్నారు. మండల పరిధిలోని ముష్టికుంట్ల గ్రామంలోని మండల పరిషత్ పాఠశాలలో మంగళవారం విద్యార్థుల కోసం 50 స్టీల్ గ్లాసులను ఆయన అందజేశారు. విద్యార్థులు ప్రతిరోజూ పాఠశాలలో రాగిజావ, పాలు తదితరాలను సద్వినియోగం చేసుకునేందుకు ఈ గ్లాసులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎంఈఓ దామాల పుల్లయ్య మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల అవసరాలను గుర్తించి దాతలు ముందుకు వచ్చి సహకరించడం అభినందనీయమన్నారు. వజీర్ వంటి దాతలు విద్యార్థుల సంక్షేమం కోసం అందిస్తున్న సహకారం పాఠశాలలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు.ముష్టికుంట్ల సర్పంచ్ పిల్లలమర్రి నాగేశ్వరరావు మాట్లాడుతూ.. విద్యార్థుల అవసరాలను గుర్తించి 50 స్టీల్ గ్లాసులను అందించిన వజీర్కు అభినందనలు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతలు ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సునీత, పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## గిలకత్తుల వెంకటరమణకు అక్షర కిరీటి బిరుదు



**పాలేరు ఆర్. సెప్టెంబర్ 22 ప్రజా జ్యోతి** కూసుమంచి మండలం గుర్వాయిగూడెం తండా పాఠశాల ఉపాధ్యాయుడు, కవి, ప్రముఖ రచయిత గిలకత్తుల వెంకటరమణకు 'అక్షర కిరీటి' బిరుదు లభించింది.176 వ జాతీయ "ద్వి శతాధిక " కవి సమ్మేళనం శ్రీ శ్రీ కళావేదిక భద్రాద్రి కవితా పండుగను డా . పాల్ రాజ్ ఇంజనీరింగ్ కాలేజీ భద్రాచలంలో నిర్వహించారు. ఈ కవితా సమ్మేళనానికి 200మందిరచయితలు,కవులు,పాల్గొన్న సభలో ముఖ్య అతిథిగా ఐటీడీఏ పీవో.బి.రాహుల్ , తాళ్లూరి పంచాక్షరయ్య ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో శ్రీ శ్రీ కళావేదిక జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరి భూషణం , జాతీయ అధికార ప్రతినిధి వరలక్ష్మి సాయిరాం, యర్రం శెట్టి పూర్ణిమ, పార్థసారథి,చేతుల మీదుగా అక్షర కిరీటి బిరుదుతో పాటు జ్ఞాపిక,ప్రశంస పత్రంతో ఘనంగా సత్కరించారు. సాహిత్య, సామాజిక రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు ఆయనను అభినందించారు.

## జీళ్ళచెరువులో వినాయక విగ్రహం వద్ద పూజలు చేసిన ఎంపీడీవో


- అన్నదానం కార్యక్రమం ప్రారంభం



**పాలేరు ఆర్ సి సెప్టెంబర్ 22 ప్రజా జ్యోతి** మండలంలోని జీళ్ళచెరువు గ్రామంలో బొడ్రాయి బజార్ లో శ్రీ వెంకటేశ్వర గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద మంగళవారం అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీడీవో జశ్వంత్ కుమార్, కార్యదర్శి రాజేష్ వినాయకుడికి పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఎంపీడీవో ప్రారంభించారు.ఆయన మాట్లాడుతూ వినాయక ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారని, అలాగే రేపు జీళ్ళచెరువు గ్రామ పెద్ద చెరువు వద్ద జరిగే నిమజ్జనం కార్యక్రమానికి అందరు తప్పకుండా సహకరిస్తూ శాంతి భద్రతల మధ్య సమన్వయంతో నిమజ్జనం చేసుకోవాలని కోరారు. గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో విగ్రహ దాతలు అంబాల వెంకటేశ్వర్లు-సత్యావతి, వినోద్ కుమార్, సీనియర్ జర్నలిస్ట్ పెంద్ర అంజయ్య, సభ్యులు ముద్రబోయిన వెంకటనారాయణ, వీరబాబు, సైదులు, మీరా, బెజవాడ శ్రీకాంత్, కొండా నగేష్, యాదగిరి పాల్గొన్నారు.

## ఈ-కేవైసీ చేయించకపోతే సబ్సిడీ కట్!

**పాలేరు ఆర్.సీ సెప్టెంబర్ 22 ప్రజా జ్యోతి:**సబ్సిడీపై వంటగ్యాస్ సిలిండర్ పొందుతున్న వినియోగదారులు ఈ-కేవైసీ తప్పనిసరిగా పూర్తి చేసుకోవాలని గ్యాస్ సంస్థలు సూచిస్తున్నాయి. ఈ-కేవైసీ పూర్తి చేయని వినియోగదారులకు సబ్సిడీ నిలిపివేసి, మార్కెట్ ధరకు సిలిండర్లు అందించే అవకాశం ఉందని పేర్కొంటున్నారు.ఈ-కేవైసీకి సెప్టెంబర్ 30 వరకు గడువు ఉన్నట్లు సమాచారం.ఈ-కేవైసీ పూర్తి చేసిన వారికి 14.2 కిలోల సిలిండర్ సబ్సిడీ ధరకు అందుతుండగా, ఈ-కేవైసీ చేయని వారికి చిన్న సిలిండర్లు మార్కెట్ ధరకు మాత్రమే లభిస్తాయని గ్యాస్ సంస్థలు చెబుతున్నాయి. గ్యాస్ బుకింగ్ చేసుకున్న వినియోగదారులు ఓటీపీ చెప్పి సిలిండర్ తీసుకోవాలని సూచించారు. కూసుమంచిలో ఇండెన్ గ్యాస్ కోసం 9603411198, 7036736676 నంబర్లను సంప్రదించవచ్చన్నారు.




# విద్యార్థుల్లో చైతన్యం నింపిన అవగాహన కార్యక్రమం

- చదువు, లక్ష్య సాధనపై సూచనలు
- పర్యావరణ పరిరక్షణపై ప్రత్యేకంగా అవగాహన



**తిరుమలాయపాలెం, ప్రజా జ్యోతి సెప్టెంబర్ 22 :** విద్యార్థులు విద్యతో పాటు వ్యక్తిత్వ వికాసం, ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించుకోవాలనే ఉద్దేశంతో తిరుమలాయపాలెం మండల కేంద్రం లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో మంగళవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాధారాణి అధ్యక్షతన ఎనిమిదో తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు.కార్యక్రమంలో ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ప్రాంతీయ అధ్యక్షులు యం.డి. నవాబ్ పాషా మాట్లాడుతూ విద్యార్థి జీవితంలో చదువుకు ఉన్న ప్రాధాన్యతను వివరించారు. విలువైన కాలాన్ని వృథా చేయకుండా లక్ష్యాన్ని నిర్దేశించుకొని, దానిని సాధించేందుకు క్రమశిక్షణతో కృషి చేయాలని సూచించారు. ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకోవడంతో పాటు వాటి సాధనకు నిరంతర శ్రమ అవసరమని తెలిపారు.మానసిక నిపుణురాలు సుప్రియ కొత్తపల్లి సామాజిక మాధ్యమాల వల్ల విద్యార్థులపై పడుతున్న ప్రభావాన్ని వివరించారు. వాటి వినియోగంలో జాగ్రత్తగా ఉండాలని సూచిస్తూ చదువుపై ఏకాగ్రత పెంచుకునేందుకు పాటించాల్సిన పద్ధతులను వివరించారు. సమయపాలన, ఆత్మవిశ్వాసం, ఏకాగ్రత విద్యార్థి భవిష్యత్తుకు ఎంతో అవసరమని తెలిపారు.జాతీయ సేవా సమన్వయకర్త బి.టి.డి.ఎస్. ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడలకు కూడా తగిన సమయం కేటాయించాలని సూచించారు. క్రీడల్లో పాల్గొనడం వల్ల శారీరక దృఢత్వం తో పాటు మానసిక ఉల్లాసం, చురుకుదనం పెరుగుతాయని వివరించారు. బొమ్మగాని నరసింహరావు పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. మొక్కలు, చెట్ల ప్రాధాన్యతను వివరిస్తూ ప్రకృతి పరిరక్షణలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. అనంతరం విత్తన ముద్దల తయారీ విధానాన్ని విద్యార్థులకు ప్రత్యక్షంగా చూపించి, వాటిని ఎక్కడ, ఏ విధంగా వేయాలనే విషయాలను వివరించారు.పర్యావరణ పరిరక్షణలో విద్యార్థులను భాగస్వాములను చేయాలనే ఉద్దేశంతో 500 విత్తన ముద్దలను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాధారాణికి అందజేశారు. వాటిని అనువైన ప్రాంతాల్లో నాటేందుకు వినియోగించాలని సూచించారు.కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని చదువు, లక్ష్య సాధన, వ్యక్తిత్వ వికాసం, ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలపై అవగాహన పొందారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేలా కార్యక్రమం సాగింది.

## ఘనంగా ఆయుర్వేద దినోత్సవం వేడుకలు

- ఆయుష్ విభాగం ఆధ్వర్యంలో ఆయుర్వేద దినోత్సవం
- మూడు రోజుల ప్రత్యేక కార్యక్రమాలు




**పాలేరు ఆర్.సీ సెప్టెంబర్ 22 ప్రజా జ్యోతి** ఈ నెల 23న తేదీన ఆయుర్వేద దినోత్సవం పురస్కరించుకొని ఈనెల 21 నుంచి 23వ తేదీ వరకు మూడు రోజుల పాటు ఆయుష్ విభాగం ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో మొదటి రోజైన 21వ తేదీన వయో వృద్ధులకు ఆరోగ్య కరమైన ఆహారాలపై అవగాహన, అంగన్వాడీ కేంద్రం లో చిన్నారుల ఆరోగ్య పదార్థాలపై పోషణ అభియాన్ అవగాహన, రెండో రోజు ఈనెల 22వ తేదీన పి హెచ్ సి నుంచి యోగా వాక్, ప్రాథమిక పాఠశాల లో చిన్నారులకు యోగా ధ్యానం చేయించి అవగాహన కల్పించామని, మూడవ రోజైన ఆయుర్వేద దినోత్సవం రోజు ఆయుర్వేద సృష్టికర్త ధన్వంతరి చిత్ర పటానికి పూలమాలలు వేసి పూజ, ఆయుర్వేద వైద్యం పై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ హోమియో వైద్యశాల వైద్యురాలు డా. పోరిక జ్యోతి, పి హెచ్ సి వైద్యుడు డా. సాయి కుమార్ పేర్కొన్నారు. ఆయుష్ విభాగం నందు ఆయుర్వేదం, యోగ, యునాని, సిద్ధ, హోమియో అంతర్భాగాలని తెలిపారు. అన్ని రకాల వ్యాధులకు వైద్యం అందించబడుతుందని, ఆయుర్వేదం, యోగ అనేవి సంపూర్ణ ఆరోగ్యం కోసం ఎంతో దోహద పడతాయని తెలిపారు. ఈ క్రమంలో మంగళవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి యోగా వాక్ నిర్వహించామని, అనంతరం అంగన్వాడీ కేంద్రం లో చిన్నారులకు యోగా సంబంధిత అవగాహన తో పాటు విద్యార్థులతో యోగా చేయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యోగ శిక్షకురాలు మాధవి, సిబ్బంది సీ హెచ్ ఓ వలీ, స్టాఫ్ నర్సులు షాజిద, మహేశ్వరి, కిరణ్ కుమార్, అయితరాజు రామకృష్ణ, వాస రాధాకుమారి, ఏ ఎన్ ఎం లు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## చారిత్రిక ప్రదేశాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించాలి

- లకారం ట్యాంక్ బండ్ వద్ద 27 న ప్రపంచ పర్యాటక దినోత్సవ ఉత్సవాలు
- జిల్లా టూరిజం అధికారి సుమన్ చక్రవర్తి



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 22 ప్రజా జ్యోతి :**చారిత్రక ప్రదేశాల పై విద్యార్థులకు అవగాహన కల్పించాలని జిల్లా పర్యాటక శాఖ అధికారి సుమన్ చక్రవర్తి సూచించారు. మండల కేంద్రంలోని బౌద్ధక్షేత్రం వద్ద మంగళవారం పర్యాటక విశిష్టత గురించి విద్యార్థులకు అవగాహన సదస్సు ను నిర్వహించారు. ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా విద్యార్థులు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. విజేతలకు బహుతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...పర్యాటక ప్రాంతంగా జిల్లాను తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. చారిత్రక, ప్రసిద్ధ పర్యాటక స్థలాలు గురించి విద్యార్థులకు వివరించాలని సూచించారు. చారిత్రకమైన ప్రదేశాల గురించి వాటి సంస్కృతిని గురించి వివరించాలని సూచించారు. ఈ నెల 27 న ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా ఖమ్మం లకారం ట్యాంక్ బండ్ వద్ద ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు విజేతలకు బహుమతులు అందిస్తామని పేర్కోన్నారు. ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించుకోవాలి



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 22 ప్రజా జ్యోతి:**వినాయక నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించుకోవాలని నేలకొండపల్లి తహశీల్దార్ పి.రాంప్రసాద్ సూచించారు. స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిమజ్జనం పై సమీక్ష సమావేశం ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...నిమజ్జనం లో ఎలాంటి ఆటంకాలు లేకుండా సంతోషంగా జరుపుకోవాలని సూచించారు. మండల పరిసర ప్రాంతాల విగ్రహాలను ముజ్జుగూడెం చెరువులో నిమజ్జనం చేసేందుకు ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. డిజెలతో ప్రదర్శనలు నిషేధం అన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. కమిటి నిర్వహాకులు అధికారులకు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ యం.యర్రయ్య, మండల పంచాయతీ అధికారి యం.శ్రీనివాసరావు, ఎస్సై పి.శ్రీనివాసరెడ్డి. 'సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ నాన్న చెక్కిన శిల్పం "బానోతు కొండ"

- పేద కుటుంబంలో పుట్టిన గిరిజన బిడ్డ "బానోతు కొండ"
- నాడు జడ్పిటిసిగా ఉన్నప్పుడు మండల అభివృద్ధి
- నేడు సతీమణి సర్పంచ్, తను ఉప సర్పంచ్ గా గ్రామ అభివృద్ధి
- నాడు ,నేడు ప్రజల ఆశీస్సులతోనే గెలిచిన గొప్ప నాయకుడు "బానోతు కొండ"
- పుట్టిన గడ్డకు సేవ చేయాలనేదే ఆయన లక్ష్యం
- మండల, గ్రామ ప్రజల్లో ఆయనకు ప్రత్యేక గుర్తింపు
- పదవి ఉన్నా లేకపోయినా ఎన్నో సేవా కార్యక్రమాలు చేసిన వ్యక్తి "కొండ"
- నాడు కరోనా బాధితులకు అండగా నిలిచిన గొప్ప మనసు గల వ్యక్తి" కొండ"







**బోనకల్, సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి) :**పేద కుటుంబం నుంచి ఎదిగిన గిరిజన బిడ్డ తన మూలాలను మరవకుండా గ్రామ అభివృద్ధి పరమావధిగా భావిస్తూ ముందుకు సాగుతున్నాడు. ఆయనే బోనకల్ మండల మాజీ జడ్పిటిసి బానోత్ కొండ.. పేద కుటుంబంలో పుట్టి ఎన్నో కష్టాలను అధిగమించి, ఎన్నో ఒడిదుడుకులు భరించి, ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటూ తన కంటూ ఓ స్థానం ఉండాలని భావించాడు. ప్రజా మనసుతో రాజకీయాల్లోకి అడుగుపెట్టాడు. నాటి నుంచి నేటి వరకు కూడా ప్రజల ఆశీస్సులే ఆయనకు వెన్ను దన్నుగా నిలిచాయి. ముందుగా గ్రామస్థాయిలో ప్రజల మనసులు గెలిచి ప్రజల నుంచి ఓ ప్రత్యేక స్థానం సంపాదించుకున్నాడు. 3 సార్లు గ్రామపంచాయతీలో వార్డు మెంబర్గా గెలిచాడు. మూడోసారి వార్డ్ మెంబర్ గా గెలిచి ఉప సర్పంచ్ గా ఎన్నికయ్యాడు. 2014 లో నాడు ఉప సర్పంచ్ గా ఎన్నికైన కొద్ది రోజులకే మరో గొప్ప అవకాశం వచ్చింది. బోనకల్ మండల ఎస్టీ రిజర్వేషన్లో మండల జడ్పిటిసి గా అవకాశం వచ్చింది.. మండల ప్రజల ఆశీస్సులతో 2014లో జడ్పిటిసిగా నిలబడ్డాడు. 3000 ఓట్ల పైచిలుకు మెజారిటీతో విజయం సాధించాడు. ఆ తరువాత ప్రజల కష్టాల్లో పాలుపంచుకుంటూ, ప్రజల గుండెల్లో స్థానం సంపాదించుకున్నాడు. జడ్పిటిసిగా గెలిచి జిల్లా పరిషత్ లో ఓ స్థానం సంపాదించుకున్నాడు. ప్రతి జిల్లా పరిషత్, మండల పరిషత్ సమావేశంలో మండల సమస్యలపై అధికారులను నిలదీశాడు. నాడు జడ్పిటిసిగా ఎన్నికై జిల్లా పరిషత్ లో బోనకల్ మండలానికి ప్రత్యేక గుర్తింపు తెచ్చాడు. మండలాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపాడు. 2014 నుండి 2019 వరకు జడ్పిటిసిగా పదవి బాధ్యతలు చేసి మండల ప్రజల్లో ఓ ప్రత్యేక స్థానం సంపాదించాడు. ఆ తర్వాత నుంచి పదవి ఉన్నా లేకపోయినా ప్రజల్లోనే ఉంటూ ఎన్నో సేవా కార్యక్రమాలు చేసి కరోనా సమయంలో తన ప్రాణాన్ని సైతం లెక్కచేయకుండా "కొండ అండ"అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాడు. నాడు కరోనా సమయంలో కరోనా బాధితులకు అండగా నిలిచాడు. నాటి నుంచి నేటి వరకు ప్రజల ఆశీస్సులతోనే సేవా కార్యక్రమాలు చేస్తూ తనకంటూ ప్రత్యేక గుర్తింపును తెచ్చుకున్నాడు. ప్రజల ఆశీస్సులతో గెలిచిన పదవులకే పరిమితం కాకుండా ప్రజా సేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాడు.. పదవి ఒక బాధ్యతగా తీసుకొని సేవ చేయాలనే లక్ష్యంతోనే నేడు మళ్లీ బోనకల్ పంచాయతీ ఎన్నికల్లో జనరల్ స్థానంలో తన సతీమణి బానోతు జ్యోతిని నిలబెట్టాడు. బోనకల్ గ్రామ ప్రజల ఆశీస్సులతో తన సతీమణి భానోత్ జ్యోతిని 963 ఓట్ల భారీ మెజారిటీతో సర్పంచ్ గా గెలిపించుకున్నాడు. తను కూడా ఉప సర్పంచ్ గా ఎన్నికయ్యారడు. పంచాయతీ ఎన్నికలు జరిగిన దగ్గర నుండి గ్రామ అభివృద్ధి లక్ష్యంగా తీసుకొని అవిశ్రాంతంగా గ్రామంలో తిరుగుతూ గ్రామ రూపురేఖలని మారుస్తున్నాడు. తనే స్వయంగా దగ్గరుండి వీధిలైట్లు, మురికి కాలవల పరిశుభ్రత, అందమైన పల్లె ప్రకృతి వనం, గ్రామ ప్రజలకు మంచినీటి వసతి , దోమల బెడద నివారణ, అలా ప్రతిరోజు ఉదయం , సాయంత్రం గ్రామంలో తిరుగుతూ ప్రజల నుండి సమస్యలు తెలుసుకుంటూ ఎక్కడ సమస్య ఉందో వెంటనే స్పందించి గ్రామపంచాయతీ వర్కర్లతో గ్రామాన్ని అభివృద్ధి చేసే దిశలో ముందుకు సాగుతున్నాడు. ఒకవైపు మండల ప్రజలతో, మరోవైపు గ్రామ ప్రజలతో మంచితనానికి మారుపేరుగా నిలుస్తూ ప్రజా సమస్యలను తన సమస్యగా భావిస్తూ చిన్నపిల్లల దగ్గర నుండి పెద్దల వరకు మంచి మర్యాదలతో పలకరిస్తూ తన పలకరింపులోని గ్రామ ప్రజలను గౌరవంగా పిలుస్తూ మండల, గ్రామ ప్రజలలో " అమ్మా నాన్న చెక్కిన శిల్పంగా" పేరు తెచ్చుకున్నాడు. ఆయనే బోనకల్ గిరిజన ముద్దుబిడ్డ ,మండల మాజీ జడ్పిటిసి, ప్రస్తుత బోనకల్ గ్రామ ఉపసర్పంచ్ బానోత్ కొండ.

## రైతు కూలీల హక్కుల కోసం ఐక్య పోరాటం

- జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని పిలుపు
- మండలంలోని పలు గ్రామాల్లో విస్తృత ప్రచారం




**తిరుమలాయపాలెం ప్రజా జ్యోతి సెప్టెంబర్ 22:** రైతులు, వ్యవసాయ కూలీలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం పోరాటాలను మరింత బలోపేతం చేయాలని పిలుపునిస్తూ అఖిల భారత రైతు కూలీ సంఘం జాతీయ నాలుగో మహాసభలకు విస్తృత ప్రచారం నిర్వహించారు. తిరుమలాయపాలెం మండలంలోని పలు గ్రామాల్లో గోడలపై నినాదాలు రాస్తూ, రైతులు, వ్యవసాయ కూలీలకు మహాసభల ప్రాధాన్యతను వివరించారు.ఈ సందర్భంగా అఖిల భారత రైతు కూలీ సంఘం మాజీ రాష్ట్ర నాయకులు మందుల రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, సాగుకు అవసరమైన ఎరువులు సకాలంలో అందించాలని అన్నారు. రైతులు ఎదుర్కొంటున్న సాగునీటి సమస్యలను పరిష్కరించడంతో పాటు వ్యవసాయ కూలీలకు భూమి సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.రైతులు, వ్యవసాయ కూలీల సమస్యలపై సమగ్రంగా చర్చించి, వారి హక్కుల సాధనకు భవిష్యత్ కార్యాచరణ రూపొందించేందుకు జాతీయ మహాసభలు దోహదపడతాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో రైతులు, కూలీలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పాలకుల దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారం కోసం ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు.ఖమ్మం పట్టణంలో సెప్టెంబర్ 28, 29, 30 తేదీల్లో నిర్వహించనున్న అఖిల భారత రైతు కూలీ సంఘం జాతీయ నాలుగో మహాసభలను విజయవంతం చేయాలని రైతులు, వ్యవసాయ కూలీలు, ప్రజలకు పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 28న నిర్వహించనున్న భారీ ప్రదర్శన, బహిరంగ సభకు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.ఈ ప్రచార కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం మండల అధ్యక్షులు గొర్రెపాటి వీరస్వామి, సీపీఐ (ఎంఎల్ ) న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్, నాయకులు షబ్బీర్, చారి, కృష్ణ, శ్రీనివాసరెడ్డి, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జనంలో వివాదం.. ఇరువర్గాల ఫిర్యాదులు



**పాలేరు ఆర్.సీ సెప్టెంబర్ 22 ప్రజా జ్యోతి** కూసుమంచి మండలం జక్కేపల్లి గ్రామంలో సోమవారం రాత్రి జరిగిన వినాయక నిమజ్జనం సందర్భంగా బాణసంచా కాల్చడంతో వివాదం చోటుచేసుకున్న విషయం తెలిసిందే.నిమజ్జనం సందర్భంగా బాంబులు కాలుస్తుండగా ఇంటి ముందు కూర్చున్న ఓ మహిళ ఒడిలో నిప్పురవ్వలు పడినట్లు సమాచారం.దీంతో మహిళ బాణసంచా కాల్చుతున్న వారిని మందలించడంతో మాటామాటా పెరిగి ఇరువర్గాల మధ్య గొడవ జరిగినట్లు తెలిసింది. అనంతరం ఇరువర్గాలకు చెందిన వారు కూసుమంచి పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి ఒకరిపై ఒకరు ఫిర్యాదులు చేసుకున్నారు.ఈ ఘటనకు సంబంధించి పోలీసులు ఫిర్యాదులను పరిశీలిస్తున్నట్లు సమాచారం.ఈ ఘటనకు సంబందించిన పూర్తి వివరాలు పోలీసుల విచారణలో తెలియాల్సి ఉంది.

## కోరట్లగూడెం గ్రామంలో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎస్సై



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 22 ప్రజా జ్యోతి:**ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం కోరట్లగూడెం గ్రామంలో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నేలకొండపల్లి యస్.ఐ శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు..మొదట వినాయక స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.. అనంతరం వారికి ఉత్సవ కమిటీ సభ్యులు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు...ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ,ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు,కోత్తపల్లి వెంకటేశ్వరరావు,రాయిగూడెం సర్పంచ్ బోయిన వేణు,నేలకొండపల్లి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యడవల్లి నాగరాజు,కణతాల గోవిందరావు , దండా రామకృష్ణ , చిట్టెంశెట్టి శ్రీనివాసరావు నాగేశ్వరరావు , షేక్ సైదా, షేక్ బోదులు, షేక్ లాల్ పాషా, షేక్ మహబూబ్ పాషా,షేక్ నజీర్ , షేక్ జానీ, షేక్ బడేమియా ,గాదె రామచంద్రరావు, గుండా సురేష్, వంగవీటి రమేష్, వంగవీటి సాయి, మార్తి గోపి,గుండా దాము, షేక్ షిలార్, గోళ్ల దామోదర్, సత్యాల విజయ లక్ష్మీ, కణతాల లీలావతి,సత్యాల స్వప్న, షేక్ షమీమ్, షేక్ సఫియా, గోళ్ల కవిత తదితరులు పాల్గొన్నారు.

## యూత్ ఆధ్వర్యంలో ఘనంగా మహా అన్నదానం

- ముఖ్య అతిథిగా మార్కెట్ చైర్మన్ బైరు హరినాథ్ బాబు
- భక్తిశ్రద్ధలతో పాల్గొన్న గ్రామస్థులు
- అన్నదానంలో సేవాభావాన్ని చాటిన దాతలు





**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** వెంకటగిరి 12వ డివిజన్ ఎస్సీ కాలనీ గిరికబావి సెంటర్ యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించా రు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ్ బాబుదంపతులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు భక్తులకు అ న్నప్రసాదాన్ని వడ్డించి, అన్నదానం చేయడం గొప్ప సేవా కార్యక్రమమని పేర్కొన్నారు. గణేష్ ఉత్సవాల సందర్భంగా భక్తుల కోసం ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు.కార్యక్రమానికి భక్తులు, గ్రామస్థులు,చప్పిడి గోవిందరావు, పెద్ద గొల్ల చిన్నబోయిన లక్ష్మీనారాయణ, కందుకూరి వెంకటనారాయణ,పొదిల తిరుపతిరావు, చిన్నబోయిన వెంకటనారాయణ, పొదిల సతీష్, దగ్గుపాటి మల్లయ్య, పొదిల రాంబాబు, మేనల వెంకట్, దగ్గుపాటి ముత్తేశం , పెద్ద సంఖ్యలో హాజరై అన్నప్రసాదాన్ని స్వీకరించారు.

## మద్యం దుకాణాలు, బార్లల్లో 24 గంటల పాటు మద్యం విక్రయాలపై నిషేధం

- వినాయక విగ్రహాల నిమజ్జనం సందర్భంగా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఉత్తర్వులు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మద్యం దుకాణాలు,బార్లు, రెస్టారెంట్లు, క్లబ్బులు ఇతర మద్యం విక్రయించే, సర్వ్ చేసే సంస్థలు నేడు ఉదయం 6.00 గంటల నుండి గురువారం ఉదయం 6.00గంటల వరకు పూర్తిగా మూసివేయాలని, ఈ సమయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ మద్యం విక్రయాలు లేదా సరఫరా చేయరాదని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశించారు.నేడు వినాయక విగ్రహాల నిమజ్జనం సందర్భంగా ప్రజల శాంతిభద్రతలను, ప్రశాంత వాతావరణాన్ని కాపాడేందుకు తెలంగాణ ఎక్సైజ్ చట్టం –1968లోని సెక్షన్ 20 ను వినియోగిస్తూ, ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## కారుపై రాళ్ల దాడి కేసులో ముగ్గురు అరెస్ట్

- కారుపై రాళ్ల దాడి ఘటనపై పోలీసుల దర్యాప్తు
- మరో ఐదుగురి కోసం కొనసాగుతున్న గాలింపు

**తిరుమలాయపాలెం,ప్రజా జ్యోతి సెప్టెంబర్ 22** మండ లం సుద్దవాగుతండా పరిధిలో చోటుచేసుకున్న కారుపై రాళ్ల దాడి ఘటనకు సంబంధించి పోలీసులు ముగ్గురు నిందితులను అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిందితులను గుర్తించి అదుపులోకి తీసుకున్నారు.పోలీసుల వివరాల ప్రకారం.. సుద్ద వాగుతండాలోని గణేష్‌మండపం వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి మండల కాంగ్రెస్ నాయకులు రామసహాయం నరేష్‌రెడ్డి, చావా శివరామకృ ష్ణ, మండల పార్టీ అధ్యక్షుడు కొప్పుల అశోక్ హాజరయ్యారు. కార్యక్రమం అనంతరం వారు కారులో తిరిగి వెళ్తుండగా ముజాహిద్‌పురం క్రాస్‌రోడ్డు సమీపం లో కారుపై రాళ్లతో దాడి జరిగినట్లు ఫిర్యాదు అందింది.ఈ ఘటనపై బోడతండకు చెందిన బోడ రమేష్‌ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తులో భాగంగా భానోత్ కిషన్, బానోత్ మోహ న్, బానోత్ రవిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వారిని కో ర్టులో హాజరుపరచగా రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై కూచిపూడి జగదీష్‌తె లిపారు.కేసులో మరో ఐదుగురు నిందితులు పరారీలో ఉన్నట్లు పోలీసులు వె ల్లడించారు. వారి ఆచూకీ కోసం ప్రత్యేకంగా గాలింపు చేపట్టినట్లు, త్వరలో వా రిని కూడా అదుపులోకి తీసుకుని కోర్టులో హాజరుపరుస్తామని ఎస్సై తెలిపా రు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలపై దర్యాప్తు కొనసాగుతోందని పేర్కొన్నారు.

## పేకాట రాయుళ్లపై పోలీసుల మెరుపుదాడి

- ఎస్సై ప్రదీప్ మెరుపు దాడులు అభినందనలు తెలియజేస్తున్న ప్రజానీకం

**వేంసూరు సెప్టెంబర్ 22 ప్రజాజ్యోతి** నిన్నటి వరకు ఒక లెక్క ఇప్పటి నుండీ మరో లెక్క అన్నట్టు వేంసూర్ ఎస్సై ప్రదీప్ శాంతి భద్రతలు కాపాడటంలో తనదైన శైలి తో ముందుకు వెళుతున్నారు. సోమవారం సాయంత్రం వెంకటాపురం గ్రామం ఊరు చివర ఒక ఇంట్లి 1.రేగళ్ల కరుణాకర్ రెడ్డి 2.నరగాని సర్వేశ్వరరావు 3. గాదె రమేష్ 4. ధీరిశాల వెంకటేశ్వరరావు 5. రేగళ్ల వెంకట రెడ్డి 6. మిద్దె సత్యనారాయణ 7. కేశవ రెడ్డి డబ్బులు పందెంగా పెట్టి లోన, బయట పేకాట ఆడుచున్నారని నమ్మదగిన సమాచారం మేరకు SI పల్లెల ప్రదీప్ వేంసూరు మరియు సిబ్బంది వెళ్ళి రైడ్ చేయగా పేకాట ఆడుచు పట్టుబడినారు. పట్టుబడిన వారి వద్ద నుండి 52 పేక ముక్కలను,7,600 రూపాయల నగదును,4 మోటారు సైకిలను,7 సెల్ ఫోన్ లను స్వాదీన పర్చుకొని 7 మంది మీద కేసు నమోదు చేయనైనది.పేకాట వలన చాలా కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి వేంసూరు ఎస్సై గా ప్రదీప్ వచ్చిన దగ్గర నుండి ఇంకా పేకాట రాయుళ్లకు చెక్ పడింది మండలం లో పేకాట ఆడాలంటేనే భయంగా ఉంది ఈ విదంగా మండలంలో తన వృత్తిని చాలా గొప్పగా నిర్వహించడం పట్ల మండల ప్రజలు అభినందనలు తెలియజేస్తున్నారు .



## గణనాథుడి సన్నిధిలో కంచర్ల జీవన్ రెడ్డి సందడి





- జుజ్జులరావుపేటలో గణేష్ మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు
- ఉత్సవ కమిటీలకు నగదు విరాళం అందజేసిన కాంగ్రెస్ నాయకులు కంచర్ల జీవన్ రెడ్డి

**పాలేరు ఆర్.సీ సెప్టెంబర్ 22 ప్రజా జ్యోతి**

గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కూసుమంచి మండల పరిధిలోని జుజ్జులరావుపేట గ్రామంలో పలు చోట్ల ఏర్పాటు చేసిన శ్రీ గణేష్ మండపాలకు ఉత్సవ కమిటీ సభ్యులు యువకులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కంచర్ల జీవన్ రెడ్డి కి ఆత్మీయ స్వాగతం పలికారు. అనంతరం కంచర్ల జీవన్ రెడ్డి విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. అనంతరం మండపాల నిర్వహణకు తమ వంతు సహాయంగా నగదు విరాళం అందజేసి ఉత్సవాలు విజయవంతంగా జరగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మార్గం గంగాభవాని, మాజీ సర్పంచ్ లు మందడి పద్మ, పడిశాల గోపి,వార్డు సభ్యులు కలకొండ రాంబాయి,కనతాల వీరయ్య పడిశాల వినయ్, పడి శాల ఉప్పయ్య మహిళ నాయకురాలు దాట్ల అనూష, కాంగ్రెస్ పార్టీ నాయకులు కనతాల నాగయ్య, మాజీ ఎంపిటిసి బారి నగేష్,శ్రీరాముల రాము, శేఖర్ రెడ్డి,శ్రీరాముల నరేష్, జిల్లపల్లి ఉప్పయ్య, సుంకర నవీన్ చౌదరి,మల్లెబోయిన వీరభద్రం, మార్గం శేఖర్, పడిశాల మహేష్, పడిశాల కొండలు,బండి లింగరాజు, మల్లబోయిన నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆ విఘ్నేశ్వరుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆకాంక్ష
- పలు గణపతి మండపాల్లో ప్రత్యేక పూజలు
- అన్నదాన కార్యక్రమాలు ప్రారంభం
- ప్రశాంత వాతావరణంలో నిమజ్జనాలు నిర్వహించుకోవాలని సూచన







**పాలేరు ఆర్.సీ సెప్టెంబర్ 22 ప్రజా జ్యోతి** విఘ్నాలను తొలగించే ఆ విఘ్నేశ్వరుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆకాంక్షించారు. గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని మంగళవారం పాలేరు, ఖమ్మం నియోజకవర్గాల పరిధిలోని పలు వినాయక మండపాలను ఆయన సందర్శించారు. ఆయా మండపాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి.. అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించారు.

### పలు మండపాల్లో పూజలు

కూసుమంచి మండలంలోని నాయకన్ గూడెం, గురవాయిగూడెం, ఖమ్మం రూరల్ మండలం తల్లంపాడు, ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్‌రోడ్ వద్ద మారుతినగర్, ఖమ్మం నగరంలోని బేడ జంగాల కాలనీ, శ్రీనగర్ కాలనీల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను మంత్రి సందర్శించారు. గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులతో కలిసి అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించారు.

### ప్రశాంతంగా నిమజ్జనం చేసుకోవాలి

గణపతి నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించినట్లుగానే నిమజ్జన కార్యక్రమాలను కూడా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని మంత్రి పొంగులేటి సూచించారు. భక్తులందరూ సమన్వయంతో ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమాల్లో ఏదులాపురం మున్సిపల్ చైర్‌పర్సన్ పోక బత్తిని అనిత, వైస్‌చైర్మన్ తమ్మినేని నవీన్, కాంగ్రెస్ పార్టీ కూసుమంచి మండల అధ్యక్షుడు బజ్జూరి వెంకటరెడ్డి, ఖమ్మం రూరల్ మండల అధ్యక్షుడు తోట వీరభద్రం, ఏదులాపురం మున్సిపాలిటీ అధ్యక్షుడు బానోత్ కిషోర్, పలువురు సర్పంచ్‌లు, కౌన్సిలర్లు, వార్డు సభ్యులు, నాయకులు, భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

## మండలంలో వినాయక నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించాలి

- డీజేలకు అనుమతి లేదు ఎస్సై బి. గోపి



**కారేపల్లి, సెప్టెంబర్ 22, ప్రజా జ్యోతి:** మండలంలోని వినాయక నిమజ్జనాలు ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించాలి, ఊరేగింపులకు డీజేల అనుమతి లేదని కారేపల్లి ఎస్సై బి. గోపి అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సింగరేణి మండల పరిధిలోని ఆయా గ్రామాలలో ఏర్పాటుచేసిన వినాయక నవరాత్రుల ముగింపు సందర్భంగా వినాయక నిమజ్జనాలు కమిటీ వారు ప్రశాంతంగా నిర్వహించాలి, ఎలాంటి అల్లర్లు,ఇతర అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకునే బాధ్యత కమిటీ వారిదే అలాగే ఊరేగింపుకి డీజేలు పెట్టరాదు. ఎవరైనా డీజే లు పెట్టనచో వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. నిమజ్జనం ఊరేగింపు పూర్తి బాధ్యతలు కమిటీ వారు తీసుకొని పోలీసు వారికి సహకరించాలని ఆయన పేర్కొన్నారు. నిమజ్జనం రాత్రి 10:00 లోపు చేయాలని ఆయన నవరాత్రుల ఉత్సవ కమిటీ వారికి తెలిపారు.